


# Dr.PRK పవర్

పోరాడితే పోయిదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 345 | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4

# పట్టభద్రుల ఎమ్మెల్సీ సమరం

**– కాంగ్రెస్ రేసులో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ జోరు**
**–'పేదల డాక్టర్'కే పట్టం కట్టాలని విద్యావంతులు, కాంగ్రెస్ శ్రేణుల ఏకగ్రీవ డిమాండ్**

**(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న వరంగల్ -- ఖమ్మం -- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వ సమరంలో సీనియర్ కాంగ్రెస్ నేత, హనుమకొండ డీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, ప్రముఖ న్యూరో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేరు ప్రథమ స్థానంలో వినబడుతోంది. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూ, గత రెండు దశాబ్దాలుగా ఉచిత వైద్యం, విస్తృత సామాజిక సేవలు మరియు పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న ఆయనకే ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని పట్టభద్రులు, దళిత బహుజన వర్గాలు, విద్యావంతులు మరియు కాంగ్రెస్ శ్రేణులు ఏకగ్రీవంగా కోరుతున్నాయి.

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సేవా ప్రస్థానం.. ఎమ్మెల్సీ రేసులో ఆయన బలాలు:

ఉన్నత విద్య ఒ అంతర్జాతీయ వైద్యానుభవం: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ BPT, MPT, MS (Psy) విద్యనభ్యసించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయి లండన్ నుండి CCT (London) అర్హత సాధించి అంతర్జాతీయ గుర్తింపు పొందారు. పక్షవాతం, నడుము నొప్పి, మెడ నొప్పి, కీళ్ల నొప్పుల నివారణలో ప్రత్యేక వైద్య నిపుణుడిగా అపార అనుభవం గడించారు.

'రామకృష్ణ హాస్పిటల్' -- పేదల వైద్య దేవాలయం: హనుమకొండ విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లేన్, హెల్ప్‌లైన్ హాస్పిటల్ ఎదురుగా 'రామకృష్ణ హాస్పిటల్'ను స్థాపించి సీనియర్ ఫిజియోథెరపిస్ట్‌గా సేవలు అందిస్తున్నారు. పక్షవాతం మరియు తీవ్ర నరాల సమస్యలతో బాధపడే నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి చికిత్సను అందుబాటులోకి తెచ్చి ప్రజల గుండెల్లో 'పేదల డాక్టర్'గా చెరగని స్థానం సంపాదించుకున్నారు.

### అప్రతిహత సామాజిక సేవ -- 'రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్':

'రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్' ద్వారా గత 21 ఏళ్లుగా వేలాది మంది నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత మందులు పంపిణీ చేస్తున్నారు. అలాగే కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్) ద్వారా వేలాది మంది యువతకు విద్య, వైద్యం మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆపద్బాంధవుడిగా నిలిచారు.

### కాంగ్రెస్ పార్టీకి కట్టర్ విధేయత -- ప్రజా పోరాటాలు:

NSUI విద్యార్థి నాయకుడిగా పార్టీ ప్రయాణం ప్రారంభించి గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ జెండానే ఊపిరిగా శ్రమిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక ప్రజా పోరాటాల్లో పాల్గొని జైలుకు సైతం వెళ్లారు. 2017 నుండి ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (AIPC) సభ్యుడిగా, హనుమకొండ డీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల భారీ విజయాల కోసం అహరహం శ్రమించారు.

ఢిల్లీ పెద్దల ఆశీస్సులు.. అధిష్టానంతో భేటీలు: ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో ప్రత్యేకంగా సమావేశమై తన సేవా కార్యక్రమాలు, నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. నియోజకవర్గంలో ఆయనకున్న అపార ప్రజాదరణ, క్లీన్ ఇమేజ్ మరియు పార్టీ పట్ల ఉన్న నిబద్ధత దృష్ట్యా అధిష్టానం కూడా ఆయన అభ్యర్థిత్వంపై అత్యంత సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.



### విద్యావంతులు, పట్టభద్రుల మద్దతు డాక్టర్ కే!

లండన్ జజు వంటి అంతర్జాతీయ అర్హత కలిగిన ఉన్నత విద్యావంతుడు, సామాజిక వేత్త, అణగారిన వర్గాల ప్రతినిధి అయిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పిస్తే, కాంగ్రెస్ విజయం తథ్యమని, పట్టభద్రుల శ్రేయస్సుకు ఆయన సరైన ప్రాతినిధ్యం వహిస్తారని మేధావులు, ఉపాధ్యాయులు, యువత ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# జూరాలకు నీళ్లివ్వండి..

**– కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్**
**– జూరాలకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని కోరిన రేవంత్**
**– నీటి విడుదలకు శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం**

**హైదరాబాద్, పవర్ న్యూస్**
ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు.జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేగా రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు.జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

**తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన**
2లో..
**ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 20 జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక**
**అధికారులను అప్రమత్తం చేసిన సీఎం**

## గ్రాడ్యుయేట్ ఎన్నికల
# కసరత్తు షురూ

**కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల**
**పదవీకాలం ముగియనున్న సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న**
**ఓటరు నమోదు చేయించిన అభ్యర్థులకే విజయం ఖాయం !**

**హైదరాబాద్, పవర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో మరో ఆసక్తికరమైన రాజకీయ పోరుకు రణభేరి వటరీగింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల చేశారు. ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ..మిగతా 2లో



# నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్ నివాసాలపై ఏసీబీ దాడులు



వివరాలు 2 లో..

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుపై ఉన్నతస్థాయి సమీక్ష

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**(హైదరాబాద్ -- పవర్, సెప్టెంబర్ 22):**
రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం (రాజ/రూ-చాష్, 1989) అమలుపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.
దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ, ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు:**
తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మళ్లీ ఈ ఉన్నతస్థాయి సమావేశం జరగడం ఇదే తొలిసారి.ప్రముఖుల హాజరు: సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, మల్లు రవి, బలరాం నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పలువురు ఎమ్మెల్యేలు, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమగ్ర సమీక్ష & గ్రీన్ ఛానెల్‌లో నిధులు: రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసంపై సుదీర్ఘంగా సమీక్షించారు. బాధితులకు సకాలంలో నష్టపరిహారం అందేలా బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేయాలని సీఎమ్ ఆదేశించారు. స్పెషల్ కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరును విశ్లేషించారు.ప్రత్యేక దృష్టి & జిల్లా కమిటీలు: గడిచిన ఐదేళ్లలో అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎక్కువ కేసులు నమోదవుతున్న 73 గ్రామాలపై పోలీసు విభాగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడ నర్సు కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని తెలిపారు.ఇందిరమ్మ స్ఫూర్తి & సంక్షేమం: 25 లక్షల ఎకరాల భూములకు అసైన్డ్ పట్టాలు అందించిన ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని సీఎమ్ పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు 31 శాతం, ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. 27.5 లక్షల మంది విద్యార్థులకు టిఫిన్, 3.48 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఆ వర్గాలకు అండగా నిలుస్తున్నామని, పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు.



# గూడేప్పాడ్ కెసిఆర్ కాలనీ-1లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## వైభవంగా మహా అన్నదానం, ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు, కోలాటాలు

**(గూడేప్పాడ్ -- పవర్, సెప్టెంబర్ 22):**
గూడేప్పాడ్ గ్రామ పరిధిలోని కెసిఆర్ కాలనీ-1లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ మరియు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గణనాథుని మండపం వద్ద ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. పూజ అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాలనీ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బొజ్జ గణపయ్య దివ్య ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

**కోలాటాలు, చిన్నారుల డ్యాన్స్‌లతో మార్మోగిన మండపం:**
ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. మహిళలు భక్తి శ్రద్ధలతో ఆడిన కోలాట ప్రదర్శనలు, చుట్టుపక్కల వారిని ఆకట్టుకున్నాయి. అలాగే చిన్న పిల్లలు భక్తిగీతాలు, సినీ గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ఉత్సాహపూరితమైన అడుగులు, డ్యాన్స్‌లతో గణపతి మండప ప్రాంగణమంతా ఆధ్యాత్మిక కోలాహలంతో మార్మోగిపోయింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు, కళాకారులకు ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ ప్రతినిధి, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా ఎనిమిది జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మరో 20 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేసింది.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సహాయక బృందాలు, కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల కసరత్తు షురూ

మొదటి పేజీ తరువాయి...



ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ కావడంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన మైలురాయి. సెప్టెంబర్ 28న విడుదల కానున్న పబ్లిక నోటీస్, ఫారం-18 ద్వారా ఓటర్ల నవటరీదు ప్రారంభం కావడం. గతంలో ఎంతమంది ఓటర్లు నవటరీదై ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్థానాల నిబంధనల ప్రకారం పాత ఓటర్ల జాబితా రద్దవుతుంది. ప్రతిసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. నవంబర్ 6 వరకు ఫారం-18 స్వీకరించి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అంటే, దాదాపు 7 లక్షల మందికి పైగా ఉండే అవకాశం ఉన్న పట్టభద్రుల ఓట్లలో.. ఎవరు ఎక్కువ మంది నిజమైన మద్దతుదారులను ఫారం-18 నింపి ఓటర్లుగా నవటరీదు చేయించగలుగుతారో, వారికే పోలింగ్ రోజు సగం విజయం ఖాయమవుతుంది.ఈసారి పట్టభద్రుల సమరం చతుర్ముఖ పోటీని తలపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, డిఏ, పెన్షన్ అంశాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా మార్చుకుని నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లను ఆకర్షించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ బలాన్ని నిరూపించుకోవడానికి కాంగ్రెస్ యంత్రాంగం క్షేత్రస్థాయి వరకు ఫారం-18 దరఖాస్తులను చేరవేసి రికార్డు స్థాయిలో ఓటర్లను నవటరీదు చేయించే పనిలో పడింది. అటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఇది అతిపెద్ద అగ్నిపరీక్ష. అసెంబ్లీ, లోకసేభ ఎన్నికల తర్వాత గ్రాడ్యుయేట్ వర్గాల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం వంటి అంశాలను లేవనెత్తి విద్యావంతులను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. గతంలో గెలిచిన మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ సీటును నిలబెట్టుకోవడంతో పాటు నల్గొండ-వరంగల్-ఖమ్మంలోనూ బలమైన పోటీ ఇచ్చేందుకు కేటీఆర్, హరీష్ రావులు ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల నవటరీదు బాధ్యతలను స్థానిక నేతలకు అప్పగిస్తున్నారు.మరోవైపు హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ పట్టభద్రుల స్థానాల్లో బీజేపీకి సంప్రదాయంగా బలమైన ఓటు బ్యాంకు ఉంది. విద్యావంతులు, ఐటీ నిపుణులు, ఆర్ఎస్ఎస్ అనుబంధ వర్గాల్లో ఆ పార్టీకి మంచి పట్టు ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న మైలేజ్‌తో పాటు రాష్ట్ర సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ అర్బన్ ప్రాంతాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ ద్వారా ఓట్లను నవటరీదు చేయించే వ్యూహంతో బీజేపీ సమాయత్తమవుతోంది. దీనికి తోడు తీన్మార్ మల్లన్న, ఇతర స్వతంత్ర, యువజన సంఘాల నాయకులు బరిలోకి దిగుతుండటంతో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి 'అభ్యర్థి ఇమేజ్' ఎంత ముఖ్యవటరీ.. 'ఓటర్ల నవటరీదు డిజైన్' అంతకంటే వెయ్యింతలు ముఖ్యం. డిగ్రీ సర్టిఫికేట్లు సేకరించి, గెజిటెడ్ అటెస్టేషన్ చేయించి, గడువులోగా ఫారం-18 అధికారులకు చేరేలా ఏ పార్టీ యంత్రాంగం నెట్‌వర్క్‌ను పక్కాగా నడుపుతుందో ఆ పార్టీయే మార్చి 2027 పట్టభద్రుల పోరులో విజేతగా నిలుస్తుంది.

# నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్ నివాసాలపై ఏసీబీ దాడులు

## లక్ష్మీ భాస్కర్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు
## ఆయన నివాసంతో పాటు బంధువులు, సన్నిహితుల నివాసాల్లో ఏసీబీ సోదాలు
## భారీ ఎత్తున నగదు, ఆభరణాలు, ఆస్తుల డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం

**హైదరాబాద్, పవర్ న్యూస్**

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డిప్యూటీ సూపరింటెం డెంట్‌గా సేవలు అందిస్తున్న డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ నివాసాలు, కార్యాలయాలపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేపట్టారు. భారీ స్థాయిలో ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే పక్కా సమాచారం, ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు ప్రారంభించాయి. ఎర్రగడ్డలోని 'కల్పతరువు అపార్ట్‌మెంట్స్'లోని ఆయన నివాసంతో పాటు, కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులకు చెందిన దాదాపు 13 ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.నిమ్స్ ఆసుపత్రిలో సుమారు 20 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీభాస్కర్, గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్ వంటి అత్యంత కీలకమైన బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వైద్య పరికరాల కొనుగోళ్లు, పరిపాలనాపరమైన నిర్ణయాల్లో గతంలోనూ ఆయనపై పలు అవినీతి ఆరోపణలు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ సోదాల్లో భారీ ఎత్తున నగదు, బంగారు ఆభరణాలు, విలాసవంతమైన భవనాలు, స్థలాలు మరియు పలు వ్యాపారాల్లో పెట్టుబడులకు సంబంధించిన కీలకమైన డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం.

# ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఘోర ప్రమాదంపై రేవంత్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్, పవర్ న్యూస్**



ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ వార్డులో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారాన్ని వ్యక్తం చేశారు. ఏసీలో చోటుచేసుకున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడు సంభవించి వార్డులో ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో చికిత్స పొందుతున్న ఇద్దరు పసికందులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరమని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరణించిన చిన్నారుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఘటన తీవ్రత తెలిసిన వెంటనే ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి... ప్రమాదంలో గాయపడిన, దట్టమైన పొగవల్ల ఊపిరాడక అస్వస్థతకు గురైన మిగిలిన పసికందులకు అత్యున్నత స్థాయి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర సాంకేతిక విచారణ జరిపి తక్షణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ఇటువంటి అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భద్రతా చర్యలను తక్షణమే పటిష్టం చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

-మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి వంటిది!
-మాదిగ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు డాక్టర్ రామకృష్ణ!
-గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు సహకరించిన రామకృష్ణ!
-నిరుపేదలకు  ఉచిత వైద్యం అందిస్తున్న పేదల డాక్టర్!
-కే మ్యాక్స్ ద్వారా ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి కోసం కృషి!
-రామకృష్ణకు అవకాశం ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం!
-ఎంవివి కన్వీనర్,ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ మాదాసి సురేష్!



(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):
మాదిగ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత, పేదల డాక్టర్ గా పేరుగాంచిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాబోయే నల్గొం,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని విద్యావంతుల వేదిక (ఎంవీవీ) కన్వీనర్, ప్రజా సంఘాల జెఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.మంగళవారం హన్మకొండలో ఆయన మాట్లాడుతూగత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డాక్టర్ రామకృష్ణ ఎంతో కృషి చేశారని,రామకృష్ణ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్) ద్వారా ప్రజలకు విద్య,వైద్యము, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, అలాంటి పార్టీలో మాదిగ బిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత తమదన్నారు.
కావున పార్టీ అధిష్టానం డాక్టర్ రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని, లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్, దళిత సంఘాల నాయకులు మోరే ఐలయ్య,పోలేపాక రాము, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రివర్గం భరోసాకు ధన్యవాదాలు: ఎమ్మెల్యే నాయినిని కలిసిన లింగాల కేదారి కుమారులు

### సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు ఉచితంగా ఆహారం అందిస్తూ ఆపన్నహస్తంగా నిలిచి, ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందిన దివంగత లింగాల కేదారి - పుష్పలత దంపతుల కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేదారి కుమారులు లింగాల కేదారి పృథ్వీరాజ్, ఆకాష్‌రాజ్‌లు మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ కష్టకాలంలో అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మరియు నిరంతరం శ్రేయోభిలాషిగా నిలిచిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన సాయం తమ కుటుంబానికి ఎంతో భరోసానిచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందికొండ బలరాం, సదానందంలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో వరంగల్‌ను హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తాం

: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
గాంధీ కుటుంబంపై బండి సంజయ్ వ్యాఖ్యలు సహించేది లేదు
బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని ధ్వజమెత్తు



(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):
వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌కు దీటుగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) భవనంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం రాత్రి 11 గంటల వరకు అధికారులతో వరంగల్ అభివృద్ధిపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించి, ప్రతి పనికీ స్పష్టమైన డెడ్‌లైన్ మరియు టైమ్‌లైన్ నిర్ణయించినట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలు కీలక విషయాలను వెల్లడించారు:కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి: మామునూరు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్‌రోడ్, ఆసుపత్రులు, ఫిల్టర్‌బెడ్, ప్రధాన దేవాలయాల అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించామని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు విడుదల చేసిందని, భూమి సమకూర్చినందున నిర్మాణంపై కేంద్రం స్పందించాలని కోరారు.దసరాకు సీఎం రేవంత్ రెడ్డి రాక: వచ్చే నెల దసరా పండగ లోపే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌కు రానున్నారని, కేయూ 50 ఏళ్ల స్వర్ణోత్సవాలు, ఆర్ట్స్ కాలేజీ శతాబ్ది ఉత్సవాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు.రూ.550 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు: రాబోయే 30-40 ఏళ్ల అవసరాలకు సరిపడేలా ఒడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్‌కు రూ.550 కోట్ల భారీ ప్రాజెక్టును తీసుకొచ్చామని, టెండర్లు పూర్తయి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు.
రాజకీయ విమర్శలపై తీవ్ర ధ్వజం: బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని ఆరోపించారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన గాంధీ కుటుంబంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ లేనిపోని వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రామ మందిరంలో చోరీకి పాల్పడిన దొంగలు బీజేపీ నాయకులేనని మండిపడ్డారు. వరంగల్ అభివృద్ధిపై సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేయడం మాని, ప్రోగ్రెస్ రిపోర్టుతో చర్చకు రావాలని సవాల్ విసిరారు.
ఈ విలేకరుల సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస రావు, ఎనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ రాణి, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, శ్రీమాన్, విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల్లో ప్రదీప్ రావు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు

### భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



(వరంగల్ -- పవర్, సెప్టెంబర్ 22):
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని పలు గణపతి మండపాల వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద కొలువుదీరిన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు చేశారు.
అనంతరం వివిధ మండపాల వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొజ్జ గణపయ్య దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.1.43 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు శంకుస్థాపన

రోడ్లు, డ్రైనేజీలు, అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు నిధులు కేటాయిస్తాం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పెద్దమ్మగడ్డ కాలనీ ప్రజలకు చెంతనే మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రూ.1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌కు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆయన ఈ అభివృద్ధి పనికి భూమిపూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు:
గత పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు: పెద్దమ్మగడ్డ ప్రాంతం దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని తీవ్ర వెనుకబడిన ప్రాంతంగా ఉండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని కేవలం తమ ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారే తప్ప, స్థానిక ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు.
స్థానికంగానే శాశ్వత వైద్య సేవలు: స్థానిక ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా రూ.1.43 కోట్లతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని సకల సౌకర్యాలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో నిరంతరం వైద్యులు అందుబాటులో ఉంటూ శాశ్వత ప్రాతిపదికన సేవలు అందించేలా అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు.
మౌలిక వసతులు, అంబేద్కర్ భవన్ హామీ: పెద్దమ్మగడ్డ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రతిపాదిత 'అంబేద్కర్ భవన్' నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి త్వరలోనే పనులు చేపడతామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా అబ్బిడి రాజిరెడ్డి నియామకం

**సహకార రంగాన్ని బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):
వర్ధన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా అబ్బిడి రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డితో పాటు నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులు మంగళవారం హనుమకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నూతన చైర్మన్ మరియు కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు:రైతులకు అందుబాటులో ఉండాలి: పీఏసీఎస్‌లు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగాభివృద్ధికి చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహకార సేవలు సమర్థవంతంగా అందేలా చూడాలన్నారు.సమిష్టి కృషితో మంచి పేరు తేవాలి: రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని, పీఏసీఎస్ ద్వారా సేవలను మరింత విస్తృతం చేస్తూ వర్ధన్నపేట పీఏసీఎస్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
అనంతరం చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కార్యవర్గ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ వర్ధన్నపేట పీఏసీఎస్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నూతన కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చిన ఘనత ఇందిరాగాంధీదే..

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టంపై ఉన్నతస్థాయి సమీక్ష**




(హైదరాబాద్ -- పవర్, సెప్టెంబర్ 22):
దళితులు, గిరిజనుల ఆత్మగౌరవం, సమానత్వం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం-1989 అమలుపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన తొలిసారిగా రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. దళితులపై ఇప్పటివరకు 7,563 కేసులు నమోదయ్యాయని, వాటిలో బాధితులకు నిబంధనల మేరకు పరిహారం, ఇతర సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టం-1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పలు ముఖ్య విషయాలు వెల్లడించారు:తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇదే తొలిసారి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజెలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని మంత్రి గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి విజెలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. కేసులు, పునరావాసంపై సమగ్ర సమీక్ష: రాష్ట్రంలో చట్టం అమలు తీరు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాసంపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. చట్టంపై అవగాహన కార్యక్రమాలు, కేసుల విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుపైనా చర్చించినట్లు చెప్పారు.

## మట్టి గణపతుల నిర్వాహకులకు ఘన సత్కారం: బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే నాయిని, సీపీ శ్వేతా

(హనుమకొండ -- పవర్, సెప్టెంబర్ 22):
వరంగల్ మహానగర గణపతి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఉత్తమ మట్టి గణపతుల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్‌రెడ్డి గారు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా ఖురా గారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.?పర్యావరణ పరిరక్షణను కాపాడే దిశగా మట్టి గణపతులను ప్రతిష్ఠించిన మండపాల నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. ఉత్తమ మట్టి గణపతుల విభాగంలో మడికొండ కింగ్ స్టార్ యూత్ అసోసియేషన్‌కు మొదటి బహుమతి, వరంగల్ రాంకీ విలాస్ గజానన మండలికి ద్వితీయ బహుమతి అందజేశారు.

**?నిమజ్జనం ప్రశాంతంగా, క్రమశిక్షణతో జరగాలి: ఎమ్మెల్యే నాయిని**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గారు మాట్లాడుతూ... రేపు నగర వ్యాప్తంగా నిర్వహించనున్న గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, అందరి సమన్వయంతో నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు ముందుగా నిర్ణయించిన సమయానికే నిమజ్జన శోభాయాత్రకు బయలుదేరాలని, పోలీస్ శాఖ సూచించిన మార్గాల్లోనే ప్రయాణించాలని కోరారు. నిమజ్జన ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేలా నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని, భక్తులు, యువత అత్యంత క్రమశిక్షణ పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ మండపాల నిర్వాహకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ, చెన్నారావుపేట మండలాల లబ్ధిదారులకు రూ.91 లక్షల విలువైన చెక్కుల అందజేత**



(నర్సంపేట-- పవర్, సెప్టెంబర్ 22):
నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని నెక్కొండ, చెన్నారావుపేట మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలానికి చెందిన 56 మందికి, నెక్కొండ మండలానికి చెందిన 34 మందికి కలిపి మొత్తం 90 మంది లబ్ధిదారులకు సుమారు రూ.91 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందజేశారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడానికే ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హరి ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు చల్లా శ్రీపాల్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, భూక్యా గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, పీసీసీ మెంబర్లు పెండెం రామానంద్, సాయింటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు తిరుమల్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అభ్యుదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రాణా ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు



(నర్సంపేట -- పవర్, సెప్టెంబర్ 22):
నర్సంపేటలోని అభ్యుదయ యూత్ క్లబ్ ఆహ్వానం మేరకు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గణపతి ఉత్సవ కార్యక్రమానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం అభ్యుదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అభ్యుదయ యూత్ క్లబ్ సభ్యులను డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి, 28వ వార్డు కౌన్సిలర్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్టు రామచందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బాణోత్ రమేష్, చెన్నారావుపేట మండల బీజేపీ నాయకులు సాంబరాజు, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చు దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, అజీమ్, అరవింద్, అనిల్, కాసుల గణేష్, రఘు, తరుణ్ సాయి, గోస్కుల సందీప్ మరియు అభ్యుదయ యూత్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# తమన్నా డ్యాన్స్ మ్యాజిక్..

**'తుమ్మక్ తుమ్మక్' మూవ్స్‌తో ఫ్యాన్స్ ఫిదా**

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా మరోసారి తన స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా జంటగా నటిస్తున్న 'ది వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' నుంచి తాజాగా విడుదలైన 'తుమ్మక్ తుమ్మక్' పాట సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఈ పాటలో తమన్నా రాయల్ బ్లూ మిర్రర్ వర్క్ లెహంగాలో మెరిసింది. డీప్ స్క్వేర్ స్వీట్‌హార్ట్ నెక్‌లైన్‌తో ఉన్న చోళీపై సంప్రదాయ మిర్రర్ వర్క్, జియోమెట్రిక్ డిజైన్లు ఆకట్టుకుంటున్నాయి. ఫ్లేర్ అయ్యే మ్యాచింగ్ స్కర్ట్‌పై వెండి దారాలతో చేసిన ఎంబ్రాయిడరీ ఆమె లుక్‌కు మరింత రాజసాన్ని తీసుకొచ్చింది. 'తుమ్మక్ తుమ్మక్ మై చలీ..' అంటూ తమన్నా షేర్ చేసిన ఫొటోలు, పాటలోని ఆమె డ్యాన్స్ మూవ్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ గ్లామరస్ లుక్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# వాటర్‌ఫాల్ వద్ద దివి సందడి

**ప్రకృతి అందాల మధ్య ఫొటోలకు పోజులు**

నటి దివి తాజాగా తన ఫ్రెండ్స్‌తో కలిసి వెకేషన్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సరదాగా గడిపింది. ముఖ్యంగా ఓ వాటర్‌ఫాల్ వద్ద దిగిన పలు ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. వాటర్‌ఫాల్ పరిసరాల్లో ప్రకృతి అందాల మధ్య దివి సందడి చేసింది. ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా గడిపిన క్షణాలను ఫొటోల రూపంలో అభిమానులతో పంచుకుంది. ఈ ఫొటోల్లో క్యాజువల్ లుక్‌లో కనిపించిన దివి తన స్టైలిష్ పోజులతో ఆకట్టుకుంది. జలపాతం, పచ్చని ప్రకృతి మధ్య ఫొటోలకు పోజులిస్తూ వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తున్నట్టుగా కనిపించింది. దివి షేర్ చేసిన ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఆమె అభిమానులు, నెటిజన్లు ఫొటోలను చూసి కామెంట్లు చేస్తున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే దివి.. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన ఫొటోలు, వీడియోలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటుంటుంది.



# ఆపిల్ బ్యూటీ సొగసు చూడతరమా..

**హన్సిక స్టైలిష్ లుక్**

తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న హన్సిక మోత్వానీ ప్రస్తుతం సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ సందడి చేస్తోంది. తన ఫ్యాషన్ సెన్స్‌తో ఎప్పటికప్పుడు అభిమానులను ఆకట్టుకునే ఈ బ్యూటీ.. తాజాగా ట్రెడిషనల్ లుక్‌లో మెరిసింది. ఐవరీ అనార్కలీ శరారా సెట్‌లో హన్సిక అందంగా కనిపించింది. దుస్తులపై ఉన్న సున్నితమైన గోల్డ్ ఎంబ్రాయిడరీ ఆమె లుక్‌కు మరింత రిచ్‌నెస్, ఎలిగెన్స్‌ను తీసుకొచ్చింది. రౌండ్ నెక్‌లైన్‌తో కూడిన లాంగ్ కుర్తా, వాల్యూమినస్ శరారా, మ్యాచింగ్ దుపట్టాతో హన్సిక ఆకట్టుకుంది. ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా చేసిన స్టైలింగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎత్నిక్ లుక్‌లో హన్సిక ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అభిమానులు ఆమె అందాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు.



# స్టైలిష్ అవతార్‌లో రాశి ఖన్నా..

**క్లాసీ వైట్ బ్లేజర్ మినీ డ్రెస్ అదుర్స్**

టాలీవుడ్ బ్యూటీ రాశి ఖన్నా తాజాగా తన స్టైలిష్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. క్లాసీ వైట్ బ్లేజర్ మినీ డ్రెస్‌లో కాన్ఫిడెంట్‌గా ఇచ్చిన పోజులు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక మోనోక్రోమ్ లుక్‌లో రాశి ఖన్నా ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ స్టైలిస్ట్ షీఫా జే గిలానీ డిజైన్ చేసిన వైట్ బ్లేజర్ మినీ డ్రెస్‌ను రాశి ఖన్నా ధరించింది. ప్లంగింగ్ నెక్‌లైన్, స్ట్రక్చర్డ్ షోల్డర్స్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు సాఫ్ట్ రెట్రో వేవ్ బ్యాంగ్స్, వార్మ్ బ్లష్ టోన్స్, న్యూడ్ లిప్‌స్టిక్‌తో మరింత స్టైలిష్ లుక్ ఇచ్చింది. ఈ గ్లామరస్ పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు 'స్టన్నింగ్', 'బ్యూటిఫుల్ ఐకాన్', 'ఫ్యాషన్ క్వీన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# వైట్ శారీలో వయ్యారం

**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఫొటోలు**

సినీ నటి కీర్తి సురేశ్ తన తాజా ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వైట్ శారీలో సాంప్రదాయ లుక్‌లో కనిపిస్తూ దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. తెల్లని చీరలో కీర్తి సురేశ్ ఎంతో అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంది. సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌లో కీర్తి ఇచ్చిన ఫోజులు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. వైట్ శారీకి తగినట్లుగా మినిమల్ యాక్సెసరీస్‌తో తన లుక్‌ను మరింత ప్రత్యేకంగా చూపించింది. కెమెరా వైపు చూస్తూ ఇచ్చిన వివిధ పోజులు ఫొటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఫొటోలను కీర్తి సురేశ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఆమె అందాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే కీర్తి.. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ సందడి చేస్తోంది.



# బాలీవుడ్ గ్రీకు సుందరి..

**పాత ఫొటో పోస్ట్ చేసిన కరీనా**

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ పాత ఫొటోలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కరీనా పుట్టిన రోజు సందర్భంగా 'హార్పర్స్ బజార్' ప్రత్యేకంగా ఓ పాత కవర్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో అభిమానులు ఆ ఫొటోలను విపరీతంగా షేర్ చేస్తున్నారు. 'జబ్ వి మెట్'లో గీత్, 'కభీ ఖుషీ కభీ ఘమ్'లో పూ వంటి పాత్రలతో యువత హృదయాలను కొల్లగొట్టిన కరీనా.. ఇటీవల 'క్రూ', 'దాయరా' వంటి చిత్రాలతోనూ అలరించింది. దశాబ్దాలుగా తన నటన, గ్లామర్‌తో బాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పాత ఫొటోషూట్‌లో కరీనా గ్లామర్, స్టైల్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. 'దివా', 'బెబో' అంటూ ప్రశంసలు కురిపిస్తూ హార్ట్, ఫైర్ ఎమోజీలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.